
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

బుధవారం 6 మార్చ్ 2024

## మీ ఆశీర్వాదం...
# వృధా కానివ్వం..!
## ఇది మోదీ వాగ్దానం..!

అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం.
కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కుటుంబ పార్టీలు పాలన సాగిస్తున్నాయి.



- మోడీ ఏదైతే చెప్తాడో అదే చేస్తాడు
- రాష్ట్రంలో బిజెపికి పెరుగుతున్న ఆదరణ
- ఇచ్చిన మాట ప్రకారం 370 ఆర్టికల్ ను రద్దు చేశాం.
- కాంగ్రెస్ పార్టీ తనను విమర్శిస్తుంది
- వారసత్వ నేతలకు భయం పట్టుకుందని
- దేశం లోని 140 కోట్ల మంది ప్రజలే నా కుటుంబం
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని ఏటీఎంగా వాడుతుంది
- విజయ సంకల్ప సభ లో ప్రధాని మోదీ.




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; మీా ఆశీర్వాదాన్ని వృథా కానివ్వను అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మంగళవారం పటాన్ చెరులో జరిగిన విజయ సంకల్ప సభ లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మోడీ ఏదైతే చెప్తాడో అదే చేస్తాడని అన్నారు. భారత్ ను ప్రపంచంలోనే ఆదర్శంగా నిలుపుతాం అని అన్నారు. తెలంగాణలో బి.జె.పి కి రోజు రోజు ఆదరణ పెరుగుతుందని భారత్ ప్రపంచానికి ఆశాకిరణంగా మారిందని సంతోషం వ్యక్తం చేశారు.ప్రపంచ దేశాల్లో తెలుగు ప్రజలు కీలక భూమిక పోషిస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 370 ఆర్టికల్ ను రద్దు అమలు చేశామని అన్నారు.

వివరాలు 2లో

# కార్మిక పక్షపాతి బిఆర్టీయు

పెన్నార్ పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో బిఆర్టీయుని బలపరచండి
కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టాం

: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; కార్మికుల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్న బి.ఆర్.టి.యు కార్మిక సంఘాన్ని బలపరిచి, మెరుగైన వేతన ఒప్పందాన్ని సాధించుకోవాలని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పెన్నార్ పరిశ్రమ కార్మికులకు పిలుపునిచ్చారు.

వివరాలు 2లో

## మహిళా సాధికారిక కార్యక్రమానికి..
# ముఖ్య అతిథిగా కమిషనర్

- గోల్ ను దృష్టిలో ఉంచుకొని కష్టపడాలి.
- సైబర్ నేరం జరిగితే 1930 నంబర్ కు కాల్ చేయాలి.
- మహిళలను గౌరవిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుంది.
- కళాశాలకు ఎల్ ఈ డి టీవి అందజేసిన యూనియన్ బ్యాంక్.
- మహిళలు చట్టాలపై అవగాహన కలిగి వుండాలి.
- వాట్స్ అప్/ ఫేస్ బుక్ ద్వారా జీవితాలు నాశనం చేసుకోరాదు.




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ :ఉమెన్ ఎంపవర్మెంట్, మహిళ సాధికారిక పూర్తిస్థాయిలో సాధించినప్పుడే దేశం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని సి పి అనూరాధ అన్నారు.యూనియన్ బ్యాంక్ అధ్వర్యంలో మంగళవారం రోజున పెద్దకోడూరు గ్రామ శివారులో ఉన్న మహిళా పాలిటెక్నిక్ కాలేజ్ లో ఉమెన్స్ డే సందర్భగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. విద్యార్థినిలకు సైబర్ నేరాలు ఇవిటీజింగ్/ పోక్సో/ చట్టాలపై అవగాహన మహిళా సాధికారిక గురించి తెలియజేశారు. విద్యార్థి దశ నుండే మనము ఏమి కావాలి ఏమి సాధించాలి అనే అంశంపై ప్రతి ఒక్కరూ రోల్ క్వాలిటీ, గోల్ క్వాలిటీ, కలిగి ఉండాలని సూచించారు. ఒక గోల్ ఏర్పరచుకొని గోల్ ను దృష్టిలో ఉంచుకొని చదువుతూ ముందుకు వెళ్లాలని ఎన్ని కష్టాలు ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇష్టపడి చదువుతూ మీరు ఏర్పరుచుకున్న గోల్ సాధించాలని కోరారు.

వివరాలు 2లో

# మీ ఆశీర్వాదం...

# వృధా కానివ్వం..!



మొదటిపేజీ తరువాయి...

అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.అయోధ్యలో రామ మందిరం నిర్మించి తీరుతామని చెప్పి చేసి చూపించామని అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కుటుంబ పార్టీలు పాలన సాగించాయని ఆ రాష్ట్రాల్లో కుటుంబాలు బాగుపడ్డాయి కానీ రాష్ట్రాలు బాగుపడలేదని అన్నారు.కుటుంబ పార్టీలకు దోచుకోవడానికి ఏమైనా లైసెన్స్ ఉందా అంటూ ప్రశ్నించారు.కుటుంబ పార్టీల వల్ల ప్రతిభ ఉన్నవారికి అవకాశాలు చిక్కడం లేదని అన్నారు. పరసత్వ రాజకీయాలను వ్యతిరేకిస్తున్నానని అన్నారు.కుటుంబ పాలన సాగించే వారికి అభద్రతాభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అవినీతిని వెలికితీస్తున్నానని అక్కస్సుతో కాంగ్రెస్ పార్టీ తనను విమర్శిస్తుందని అన్నారు.వారసత్వ నేతలకు భయం పట్టుకుందని వారసత్వ రాజకీయాలను తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ప్రజల నమ్మకాన్ని తాను ఎట్టి పరిస్థితి వమ్ము కానివ్వనని వాగ్దానం చేశారు.దోచుకున్న నల్లధనాన్ని దాచుకోవడానికి కుటుంబ పార్టీల నేతలు విదేశాల్లో ఖాతాలు తెరిచాయని హేళన చేశారు. 140 కోట్ల మంది ప్రజలే నా కుటుంబం అంటూ ప్రసంగించారు. మీ కలలు నెరవేర్చడమే నా లక్ష్యం లక్ష సాధనలో ముందుకు సాగుతానని అన్నారు. మేమంతా మోదీ కుటుంబం అంటూ తెలంగాణ ప్రజలు అంటున్నారని అన్నారు. తెలంగాణ యువత స్వప్నాలను నిజం చేయడానికి తాను అహర్నిశలు ప్రణాళికలు రచిస్తున్నానని అన్నారు. 70 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేయని పనులను బి.జె.పి ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసి చూపించిందని అన్నారు. కోట్లాది మంది ఎస్సీ యువత కలలను నిజం చేసి చూపమని అన్నారు. నాణెం కు ఒకవైపు కాంగ్రెస్ అయితే మరోవైపు బీ.ఆర్.ఎస్ పార్టీ అని విమర్శించారు మొన్నటి వరకు బీ.ఆర్.ఎస్ పార్టీ ప్రాజెక్టుల పేర లక్షల కోట్లు దోపిడీకి పాల్పడితే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏ.టీ.ఎంగా వాడుతుంది అంటూ విమర్శించారు. తెలంగాణలో మాదిగల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని అన్నారు. మూడోసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే సమూలమైన మార్పులు తేవడానికి కృషి చేస్తానని అన్నారు మోడీ లక్ష్యం వికసితభారత్ అని భారతదేశాన్ని అగ్ర భాగాన నిలవడం కోసం కృషి చేస్తానని అన్నారు.





## ఘనంగా గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటిలోని బాలాజీ నగర్ 6వ వార్డ్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. బాలాజీ నగర్ యూత్ సభ్యులు, కౌన్సిలర్లు, ప్రజలు పెద్ద ఎత్తున బొల్లారం లోని ప్రముఖులు, అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు తో పెద్ద ఎత్తున సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ యూత్ సభ్యులు, కౌన్సిలర్లు, పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారిక కార్యక్రమానికి..

# ముఖ్య అతిథిగా కమిషనర్

మొదటిపేజీ తరువాయి...

పాలిటెక్నిక్ చదువుతున్న మీరు ఇంజనీర్ చదువు పూర్తి కాగానే హైదరాబాదులో రాబోవు రోజుల్లో ఎన్నో ఐటీ కంపెనీలు వస్తున్నాయి వాటి ద్వారా నిరుద్యోగులైన యువతీయువకులకు ఎంతోమందికి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి మహానుభావులైన గొప్ప గొప్ప వ్యక్తుల బయోగ్రఫీ పుస్తకాలు చదవాలని వాటి ద్వారా సమాజం గురించి జీవితం గురించి మనం ఏర్పరుచుకున్న గోల్ గురించి ఒక అవగాహన వస్తుందని సూచించారు. అట్రాక్షన్ ద్వారా యుక్త వయస్సులో ప్రేమలో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే పట్టుదల, కృషితో పాటు కఠోర సాధన అవసరమని, లక్ష్య సాధనలో యువతకు ఎన్ని అవంతరాలు ఎదురైయిన వాటన్నిటిని అధిగమించి లక్ష్యం కోసం ముందుకుసాగిపోవాలని జీవితంపై ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకొని ఏదైనా ఉద్యోగం సాధిస్తామని టార్గెట్ పెట్టుకొని చదివి మీ తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. లను గౌరవించిన అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని. పేద, మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చిన మనం చక్కగా చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. యుక్తవయసులో మంచి చెడు గురించి పెద్దగా ఆలోచించాలని సూచించారు.మీకు తెలియకుండానే ఇతరులను మాటలతో గాయ పరుస్తారు ఏం చేస్తున్నారు ఏం మాట్లాడుతున్నారు అనే దానిపై స్పష్టత ఉండాలని సూచించారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. సోషల్ మీడియాకు చాలా దూరంగా ఉండాలని మన వ్యక్తిగత సమాచారము ఫోటోలు ఎట్టి పరిస్థితుల్లో కూడా సోషల్ మీడియాలోపెట్టవద్దు, వాట్సప్/ ఫేస్ బుక్ ద్వారా కేసుల్లో ఇరుక్కుని జీవితాలు నాశనం చేసుకున్న విద్యార్థినీ విద్యార్థుల గురించి తెలిపారు. విద్య పట్ల అవగాహన, లక్ష్యాన్ని ఏర్పరచుకుని లక్ష్య ఛేదన గురించి చేయవలసిన అంశాల గురించి, విద్యార్థి దశలో నడవడిక సంస్కారం గురించి తోటి విద్యార్థినీ విద్యార్థులతో నడుచుకోవలసిన విధానం గురించి, ర్యాగింగ్/ఇవిటీజింగ్/పోక్సో/వరకట్నం బాల్య వివాహాల చట్టాల గురించి, కొన్ని కేసులలో ఇబ్బంది పడిన విద్యార్థినీ విద్యార్థుల గురించి ఉదాహరణలు చెప్పి అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మీ స్నేహితులను తల్లిదండ్రులను తోటి వారిని సైబర్ నేరాల బారిన పడకుండా చూసుకోవాలని తెలిపారు ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే జాతీయ సైబర్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు ఎల్ఈడి టీవీనీ చేతుల మీదుగా డొనేట్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ స్నేహలత, వికాస్ రాజ్ యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ సిద్దిపేట, వీర రాఘవ డిప్యూటీ రీజనల్ హెడ్ సిద్దిపేట, సంజయ్ కుమార్ చౌదరి డిప్యూటీ రీజనల్ బ్యాంకు హెడ్ బిజినెస్ ఆపరేషన్, ముఖేష్ హౌసింగ్ బోర్డ్ కాలనీ బ్రాంచ్ హెడ్, కళాశాల అధ్యాపకులు విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక పక్షపాతి బిఆర్టియు

మొదటిపేజీ తరువాయి...

ఈ నెల 6వ తేదీన పెన్నార్ పరిశ్రమంలో జరగనున్న కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం పటాన్చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడలో గల పెన్నార్ పరిశ్రమ వద్ద ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్లో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గతంలో జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో కార్మికులు ఎంతో నమ్మకంతో బిఆర్టియూ నాయకత్వాన్ని బలపరిచారని, ఇందుకు అనుగుణంగా కార్మికులకు మెరుగైన వేతనం ఒప్పందం అందించడంతో పాటు వివిధ సౌకర్యాలు కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో పనిచేసిన కార్మిక సంఘాలకు విభిన్నంగా పనిచేయడంతో పాటు ప్రతి కార్మికుడి సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి గంట గుర్తుపై ఓటు వేసి బి ఆర్ టి యు ని గెలిపిస్తే అందరికీ ఆమోదయోగ్యమైన వేతన ఒప్పందం చేయించడంతోపాటు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందించడం, నిష్పక్షపాతంగా ప్రతి కార్మికుడికి సకాలంలో ప్రమోషన్లు అందించేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు, పెన్నార్ కార్మిక సంఘం అధ్యక్షులు రాంబాబు యాదవ్, బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, బిఆర్ఎస్ పార్టీ పటాన్చెరు మండలం అధ్యక్షులు పాండు, కార్మిక సంఘం ప్రతినిధులు ఎన్ వి రావు, లక్ష్మారెడ్డి, సోమేశ్వర్, పెంటయ్య, వెంకటేశ్వర్లు, మహేష్, జానకిరామ్, రామ్ మోహన్ రావు, శ్రీ రామ్ సింగ్, బి వి రావు, భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# నేడే సిద్దిపేట ఆర్డివో కార్యాలయం వద్ద ధర్నా




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నింపుకోవడమే ధ్యేయంగా ఎల్ ఆర్ఎస్ తెర పైకి తెచ్చి కాంగ్రెస్ పార్టీ మరో సారి మాట మార్చిందని బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, రియల్ వ్యాపార సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జంగం రాజలింగం అన్నారు. మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు గ్రామ పంచాయతీ లేవుట్లను ఉచితం రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎల్ ఆర్ ఎస్ కట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్ ఆర్ ఎస్ వలన ప్రజల పై ఆర్థిక భారం మోపనుందని ఆగ్రహం వ్యక్తం చేశారు... గ్రామాల్లో సర్పంచిల పదవికాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ పాత వెంచర్ల హద్దురాళ్లను తొలగిస్తారన్నారు. దీంతో స్థల యజమానులు ఆందోళనకు గురైతున్నారని వాపోయ్యారు. స్పెషల్ ఆఫీసర్ల అత్యుత్సాహంతో స్థల యాజమానుల మధ్య వివాదాలు చెలరేగే అవకాశం ఉందన్నారు. జిల్లాల్లో రియల్ ఎస్టేట్ పై 20వేల మంది ఉపాధి పొందుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయంతో వారందరు రోడ్డున పడే అవకాశం ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ధర్నా లో పార్టీ శ్రేణులు, వ్యాపార సంఘం ప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.. ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ నేతలు వజీర్, సుమన్ రెడ్డి, ఇర్షాద్, రెడ్డి ప్రభాకర్ రెడ్డి, రమేష్, తిరుపతి, సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు జువ్వన శంకర్, వంగ మల్లారెడ్డి, కోశాధికారి మొరంశెట్టి జే గుండ్ల జనార్ధన్, జల్లపల్లి క్రిష్ణ, శ్రీరాం శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, కడవేర్గు రాజు తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టానం ఆదేశిస్తే సమరానికి సై బోనీపల్లి మనోహర్ రావు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అధిష్టానం ఆదేశిస్తే మెదక్ పార్లమెంట్ స్థానం నుండి సమరానికి సై అంటూ బా రా స నేత బోనీపల్లి మనోహర్ రావు మంగళవారం రోజున మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ అయన అభిప్రాయాన్ని వెల్లడించారు. మిరుదొడ్డి మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామానికి 1994 సంవత్సరలో సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడి ప్రజలతో మమేకమై బాధ్యతలను తనదైన శైలిలో నిర్వహించి ప్రజల్లో చెరగని ముద్ర వేసిన నాయకుడిగా రాణించాసని అన్నారు.1998 లో నవజ్యోతి స్వచ్చనీద సంస్థను స్థాపించి గ్రామీణ ప్రాంత మహిళలను చైతన్యం చేసేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతానీలో విద్యార్థులకు నాన్యమైన విద్యను అందించ డానికి నవజ్యోతి సంస్థ అధ్వర్యంలో పాఠశాలలను స్థాపించి ఎంతో మందికి విద్యను అందించడం జరిగిందన్నారు.మహిళా సాధికారత సేవలు చేసినందుకు గాను 1998 లో జాతీయ స్థాయిలో నాబార్డ్ అవార్డ్ అందుకోవడం జరిగిందని అన్నారు.నాటి నుండి గ్రామీణ ప్రాంతాల ప్రజల కు అందుబాటులో ఉంటూ సేవలు చేసినందుకు గాను నాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి 2008 లో పిలిచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా దుబ్బాక నియోజకవర్గం నుండి అసెంబ్లీ ఎన్నికలకు అవకాశం ఇవ్వడం జరిగిందని చెప్పారు.నేను దుబ్బాక నియోజకవర్గం లో టి డి పి పార్టీ లేకుండా చేస్తానని దివంగత నేత చెరుకు ముత్యం రెడ్డి చెప్పడం వల్ల వై యస్ రాజశేఖర్ రెడ్డి 2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా అనాడు చెరుకు ముత్యం రెడ్డి కి అవకాశం ఇవ్వడం జరిగిందని అన్నారు.2001 లో బా రా స లో చేరి పల్లె బాటల వంటి కార్యక్రమాలు చేపట్టి గ్రామ గ్రామాన బా రా స పార్టీ జండా గద్దెలు నిర్మించడం జరిగిందని చెప్పారు.2002 నుండి మెదక్ ఉమ్మడి జిల్లా స్వ చ్ఛనీద సంస్థల చైర్మన్ గా కొనసాగుతూ ప్రజల మధ్యే ఉంటున్నానని తెలిపారు.నాటి నుండి నేటి వరకు గ్రామీణ , పట్టణ ప్రాంత ప్రజల జీవన స్థితిగతులు తెలిసిన నాయకుడిగా ప్రజా సేవ చేస్తూ ప్రజల మధ్యే ఉంటున్నానని తెలిపారు.బా రా స అధినేత కేసీఆర్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం ఇస్తే పోటీ చేసి గెలిచి తీరుతానని దీమా వ్యక్తం చేస్తున్నారు.

# ప్రారంభమైన శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

## – రంగురంగులతో ఆలయం ముస్తాబు



ఝరాసంగం,మేజర్‌న్యూస్:దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు మంగళవారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ బ్రహ్మోత్సవాల కోసం ఆలయ ఈఓ శశిధర్ అధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.ఆలయాన్ని ఇప్పటికే రంగురంగులతో తీర్చిదిద్ది ముస్తాబు చేశారు.ఈ ఉత్సవాలు తిలకించేందుకు వచ్చే భక్తుల కోసం అసౌకర్యం కలుగ కుండా విస్తృతమైన ఏర్పాట్లు చేశారు.కాగా ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ అలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు.ఈ సారి కూడా అందుకు అనుగుణంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు.గత 15 రోజుల నుండే ఈ ఉత్సవాలకై ఆలయంలో ఏర్పాట్లను కొనసాగిస్తున్నారు.ఇప్పటికే ఉన్నత అధికారుల నేతృత్వంలో జాతర నిర్వహణకై చేయవల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అందరిని సమయత్తం చేశారు.కాగా రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు కర్నాటక,మహారాష్ట్రాలకు చెందిన భక్తులు ఈ ఉత్సవాలు తిలకించేందుకు భారీగా తరలి వస్తారు.ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఏడుపాయల జాతర తర్వాత ఈ ఉత్సవాలకు ఏటా భక్తులు లక్షలాధిగా తరలి వస్తారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.





### ఆలయ చరిత్ర

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకేతికి సంగమేశ్వరస్వామి ఆలయానికి ఎంతో విశిష్ట చరిత్ర ఉంది.ఈ స్వామి చరిత్ర స్కంద పురాణంలో విశిదికరించడం జరిగింది.బ్రహ్మసృష్టి కార్యం పూర్తి చేసిన పిదప కేతకి వన(మొగిలి) ప్రాంతాన పరమేశ్వరునికై ద్యానింపగా బాణాలింగాకారుడైన శివుడు ప్రత్యక్షమై బ్రహ్మచే స్థాపించి కమండలంలోని జలంచే అభిషేకింపబడిన బ్రహ్మచేదేవుని కోరికచే ఈ కేతకి వన ప్రదేశంలో శాశ్వతంగా భక్తుల పూజిలందుకొనుచు ఉండగలనని వరం పొందేను.కేతకి అను అప్సర శాప విమోచనంచే కేతకి వనంగా వెలసి బాణా లింగాకారుడగు పరమ శివుడు కేతకి పుష్పలచే నర్చించబడుచుండేను.కేతకి పుష్పాలచే అర్చించుటచూ కేతకి సంగమేశ్వరుడుగా స్థిరనామం ఏర్పడింది.

### అమృత గుండం–అష్టతీర్థాలు

ఈ ఆలయం వెనుక భాగంలో ఉన్న గుండంలో అష్టతీర్థాలు ఉన్నట్లు చరిత్ర చెప్పుతుంది. పూర్వం ఈ స్థలంలో మహాపురుషులు యజ్ఞం చేసినట్లుగా ఆర్యోక్తి.కృతయుగాన సూర్యవంశపు రాజు శ్రీకుంపేంద్రభూపాలు భయంకరమైన చర్మవ్యాధి రోగపీడితడై దేశమండలి అన్ని పవిత్ర పుణ్యక్షేత్రాలు దర్శించినప్పటికి ఏమాత్రం నయం లేకపోయింది.చివరికి ఒక్కనాడు కేతకి వనాని వేట మార్గాన వచ్చి ఒక్క లేడిని చూసి తరుముతు ఈ ప్రదేశానికి వచ్చాడు.ఇంతలో రాజుకు దాహం వేసి నీటికై వెతుకుతుండగా ఝరాకుండం కనబడింది.రాజు అందులోని నీరు త్రాగి కొంత సేపు విశ్రాంతి తీసుకుని తిరిగి ఇంటి ముఖం పట్టినాడు.ఇంటికి వెళ్లగానే భార్య చంద్రకళ ఏమిటి నీ చర్మ రోగం ఎలాపోయిందని ప్రశ్నించింది.రాజు తన వేట వృతాంతాన్ని చెప్పారు.అటు పిమ్మట రాజు అచట బాణలింగ రూపుడగు శివనర్చించి ఆలయం వద్ద గుండం నిర్మాణం గావించెను. ఈ గుండానకి అమృత గుండమని పేరు పెట్టారు.ఇందులో నారాయణ, ,దర్మ,రుషి. వరుణ, సోమ, చంద్ర, దత్త, యమజలాలు అష్టతీర్తాలు ప్రసిద్దినొంది భక్తులను పునితులుగా చేయుచున్నవి.కాశీ నుండి ఒక్క ధార ఇందు కలిగియుందని పూర్వికుల కథనం.

బ్రహ్మోత్సవ కార్యక్రమాలు

### మొదటి రోజున మంగళవారం శిఖర

పూజ,పల్లకి సేవ,అంకురార్పణం,ధ్వజారోహణం,విఘ్నేశ్వర పూజ,స్వామికి రుద్రాభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన,భజనలు తదితర ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.అలాగే ఈ నెల 13వ తేది వరకు ఉత్సవాలు చేపట్టడానికి ఏర్పాట్లు చేశారు.ఈ నెల 6 వ తేదిన స్వామికి రుద్రాభిషేకం,అమ్మవారకి కుంకుమార్చన,రాత్రికి పల్లకి సేవ భజనలు,7న రుద్రాభిషేకం, అమ్మవారిక కుంకుమార్చన,సాయంత్రం శేశవాహనసేవ గ్రామంలో ఊరేంగు,పల్లకిసేవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.8వ తేదిన మహాశివరాత్రి సందర్భంగా అగ్నిప్రతిష్ట, గణపతిహోమం, అభిషేకం,రాత్రికి లింగోద్భవ సమయంలో మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, రుత్విక్కరణ,పల్లకిసేవ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు .అలాగే 9న రుద్రస్వాహకార హోమం, నవగ్రహశాంతి హోమం,సాయంత్ర నందివాహనసే,రాత్రికి అగ్నిగుండం పూజ,అగ్ని ప్రతిష్ట, 10న తెల్లవారు జామున అగ్నిగుండం, సాయంత్రం,పార్వతిపరమేశ్వరుల కాల్యాణమహోత్సవం,రాత్రికి విమానరథోత్సం, 11న పూర్నాహుతి,పల్లకిసేవ,స్వామికి అభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన భజనలు ,12న అమ్మవారికి కుంకుమార్చ,స్వామికి అభిషేకం,రాత్రికి పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అలాగే 13న చివరి రోజు లక్షభిల్వార్చన,పల్లకిసేవ,అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.జాతర సందర్భంగా డీపీఆర్ఓ శాఖ ద్వారా పాటలు,డ్రామ,చలనచిత్ర ప్రదర్శన,సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.జహీరాబాద్,బీదర్ తదితర ప్రాంతాల నుండి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడుపనున్నారు.ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ఈఓ శశిధర్ కోరారు.

# విద్యార్థులు కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి

## –మండల వైస్ ఎంపీపీ శేరిపల్లి యాదగిరి



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్ : విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మండలం వైస్ ఎంపీపీ శేరిపల్లి యాదగిరి అన్నారు. మంగళవారం మండలంలోని రావురుకుల గ్రామానికి చెందిన డాక్టర్ బండి శ్రీకాంత్ తన తండ్రి బండి చిన్న నరసయ్య జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యార్థులందరికీ పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీకాంత్ తన తండ్రి జ్ఞాపకార్థం పరీక్షా సామాగ్రిని అందజేయడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా బండి గోదావరి మాట్లాడుతూ తమ పిల్లలు బాగుపడాలని తల్లిదండ్రుల కాయ కష్టం చేసి పిల్లలను చదివిస్తారని చెప్పారు. వారి ఆశయాలకు అనుగుణంగా బాగా చదవాలని సూచించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం ,ఉపాధ్యాయులు కలిసి గోదావరిని, మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బండి పావని, నరహరి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ ముగ్గుల పోటీల నిర్వహణ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ; మహిళా శిశు సంక్షేమ శాఖ సంగారెడ్డి జిల్లా లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ లో అధికారుల సమక్షంలో క్రీడా పోటీల ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా గ్రామ మండల మరియు జిల్లాస్థాయిలో అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని కె లలిత కుమారి మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తూప్రాన్ మున్సిపల్ అవిశ్వాస సమావేశం ఏర్పాట్లు

### : తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపల్ అవిశ్వాస తీర్మాన సమావేశం ఏర్పాట్లు ఆర్డీఓ జయచంద్ర రెడ్డి పరిశీలించారు. తూప్రాన్ సీఐ శ్రీ కృష్ణ, ఎస్సై శివానందం, కమిషనర్ ఖాజా మొయినుద్దీన్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేపటి మున్సిపల్ అవిశ్వాసానికి సంబంధించి ఆర్డీఓ జయచంద్ర రెడ్డి సమావేశం మందిరం పరిసరాలను పరిశీలించారు. సమావేశాన్ని అనువనువున రికార్డ్ చేసేందుకు సీసీ కెమెరాలు, లైవ్ ఏర్పాటు, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ కు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం అవిశ్వాసం 11 గంటలకు ప్రారంభమై మెజార్టీ సభ్యుల కోసం అరగంట వేచి చూస్తామని అనంతరం అవిశ్వాస తీర్మానం ప్రవేశానికి 11 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుందని తూప్రాన్ మున్సిపల్ అవిశ్వాసం తీర్మానానికి ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి జిల్లా కలెక్టర్ ఇవ్వడంతోని తూప్రాన్ మున్సిపాలిటీ లోని 16 మందిలో సభ్యులతో పాటు ఒక ఎమ్మెల్సీ కూడా పాల్గొంటారని తెలిపారు. 11 గంటలకు 30 నిమిషాలకు ప్రారంభమై అవిశ్వాస తీర్మానానికి ఎవరికి మద్దతు తెలపాలన్న చేతులు పైకి లేపి మద్దతు తెలపాలి ఒకవేళ మద్దతు సరిపోనేట్లయితే వాయిదా వేయడం జరుగుతుందని అనంతరం మధ్యాహ్నం మళ్లీ ప్రారంభమై 2/3 మెజార్టీ వచ్చినవారికి మద్దతు అవిశ్వాస తీర్మానం నెగ్గినట్టు అన్నిటినీ పరిశీలించి జిల్లా కలెక్టర్ పంపియడం జరుగుతుందని అవిశ్వాస తీర్మానంలో నెగ్గిన వారిలో 15 రోజులు వైస్ చైర్మన్ కు ఇన్చార్జి ఇవ్వడం జరుగుతుందని, 15 రోజుల తర్వాత కలెక్టర్ ఆదేశాల మేరకు మళ్ళీ మున్సిపల్ చైర్మన్ ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన తెలిపార. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు రఘు వర్ధన్, ఆర్ ఐ రమేష్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగోపులారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీటీసి



మునిపల్లి : తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మంగళవారం నాడు మండల పరిధిలోని పెద్దగోపులారం గ్రామంలో రూ.5 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను పెద్దగోపులారం ఎంపీటీసీ బుర్కల పాండు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో గ్రామాలు అభివృద్ధి జరగలేదన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పలు అభివృద్ధి పనులు చకచగా జరుగుతున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు రాచయ్య, కిష్టయ్య, మాజీ ఉప సర్పంచ్ బుడ్డ నర్సింలు, గ్రామ పెద్దలు శ్రీశైలం, బాలయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు, నాయకులు నరేందర్, బుడ్డ మల్లేష్, నీలం శ్రీనివాస్, మహేందర్, అమరేశ్వర్ తదితరులుపాల్గొన్నారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల డాక్యుమెంట్ సేకరణ

- ప్రతి ఎంపిడిఓ, మున్సిపల్ వార్డు కార్యాలయాలో ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు
- ప్రజాపాలన సాఫ్ట్ వేర్ పని తీరు పై క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలి
- అర్హులైన లబ్దిదారులకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- జిల్లా పాలన సేవా కేంద్రాల సాఫ్ట్ వేర్ పై జిల్లా కలెక్టర్ లతో రివ్యూ నిర్వహించిన విద్యుత్ శాఖ కార్యదర్శి



### : విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రజా పాలన సేవ కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కొరకు అవసరమైన డాక్యుమెంట్లు సేకరించి ప్రజాపాలన సాఫ్ట్ వేర్ లో నమోదు చేయాలని విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ సంబంధిత అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ నుండి విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.మెదక్ ఐడిఓసి కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు వీడియో కాన్ఫరెన్స్ లో విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వీ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదేవిధంగా మున్సిపాలిటీలలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రజా పాలన కార్యక్రమం కింద క్షేత్రస్థాయి నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేశామని, తెల్ల రేషన్ కార్డు వివరాలు, ఆధార్ కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు లింక్ ఉన్న దరఖాస్తుదారులకు ఇప్పటికే ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.గృహ జ్యోతి కింద ఎంపికైన లబ్ధిదారులకు జీరో బిల్లులు పంపిణీ చేస్తున్నామని, ప్రజా పాలన దరఖాస్తు సమయంలో వివరాలు సరిగ్గా నమోదు చేసుకొని దరఖాస్తుదారులు, నూతన ప్రజా పాలన దరఖాస్తుల సైతం ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా సమర్పించవచ్చని ఆయన తెలిపారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో వినియోగించే సాఫ్ట్వేర్ పనితీరును రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు/తెల్ల రేషన్ కార్డు వివరాల ద్వారా ప్రజా పాలన దరఖాస్తును గుర్తించాలని, అనంతరం తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్/విద్యుత్ మీటర్ నెంబర్ మ్యాచ్ ఐతే సదరు లబ్ధిదారులను గ్యారంటీ పథకాల కింద ఎంపిక చేసామని, వివరాలు మ్యాచ్ కాని పక్షంలో మరోసారి సరైన వివరాలు నమోదు చేయాలని అన్నారు.తెల్ల రేషన్ కార్డు వివరాలను ముందుగా వ్యాలిడేట్ చేయాలని, ముందస్తుగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారినిగా గుర్తించిన తర్వాత సదురు దరఖాస్తుదారులు అందించే గ్యాస్ కనెక్షన్ నెంబర్ వివరాలు, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు వ్యాలిడేట్ చేయాలని అన్నారు. ఒక తెల్ల రేషన్ కార్డు పై ఒక గ్యాస్ కనెక్షన్, ఒక విద్యుత్ మీటర్ కనెక్షన్ కు మాత్రమే గ్యారెంటీ పథకాలు వర్తిస్తాయని అన్నారు. ప్రజా పాలన సేవా కేంద్రాలలో అవసరమైన మేర దరఖాస్తులు అందుబాటులో ఉండాలని, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు పై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజాపాలన సేవా కేంద్రాలో విధుల నిర్వహణ, సాఫ్ట్ వేర్ లో వివరాల నమోదుపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని ఆయన కలెక్టర్ లకు సూచించారు.సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా ప్రజా పాలన కేంద్రాల గురించి మాట్లాడుతూ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్,, వార్డులలో 10, మండలాల్లో20 మొత్తం 30 ప్రజాపాలన కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండలాల్లో ఎంపీడీవోలు అందుబాటులో ఉంటారని ప్రజలు తమ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్ , విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలను తీసుకుని వచ్చి ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గృహ జ్యోతి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలలో తమ అర్హతను పరిశీలించి అర్హులు వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

అక్బర్ పేట, భూనీపల్లి, మేజర్ న్యూస్ : స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని మంగళవారం రోజున మండల పరిధిలోని రుద్రారం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు పాఠాలు బోధించారు,,, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి మండల నోడల్ అధికారి అంజాగౌడ్ ప్రత్యేక అతిథి గా విచ్చేసి,,, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ ను కనబరుస్తారనీ అన్నారు,,,. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ర్యాకం మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో చదివి జీవితం లో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు,,,ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా పాలమాకుల హృదయ్ వరుణ్, మండల విద్యాశాఖ అధికారిగా గోరిటి శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మాడుగుల ప్రదీప్, పి. ఈ టి గా అనంతుల యశ్వంత్ కుమార్, ఉపాధ్యాయులుగా సావిత్రి , ధరణి, సాధిక, సాత్విక,.నన, ప్రత్యూష,టి అక్షయ్,సుమయ, ఆరాధన, అదిత్య, అవినాష్, అశ్వంత్, చాందినీ,హర్షవర్ధన్ , మన్విత్ ,అరవింద్, కె.అక్షయ్, వరుణ్ తేజలు వ్యవహరించారు.,,, అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పూర్వకంగా బహుమతులు ను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వెంకటరాజం, రామచంద్ర, బాలకృష్ణ, భవాని, అనిత, పాల్గొన్నారు.



# లక్కీ డ్రాలో విజేతలైన ప్రయాణీకులు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : దసరా పండుగ-2023 సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసినందుకు గాను లక్కీ డ్రా ద్వారా సిద్దిపేట మరియు దుబ్బాక డిపో పరిధిలో 4 ప్రయాణికులు నగదు బహుమతులు గెలుచుకోవడం జరిగిందని సిద్దిపేట డిపో మేనేజర్ వై. సుఖేందర్ రెడ్డి మంగళ వారం రోజున పత్రిక ప్రకటనలో తెలిపారు. పి.శ్వేత-సిద్దిపేట-917722547 సి హెచ్ మల్లేశ్వర చారి-సిద్దిపేట-9440157772. బి.సురేందర్-తిరువులాపూర్-9010847120. కిషన్-దుబ్బాక-9959279643 పై ప్రయాణికులు తమ ఆధార్ కార్డు,పాస్ పోర్ట్ ఫోటో మరియు బ్యాంకు పాస్ బుక్ ఫ్రంట్ జిరాక్స్ కాపీలను సిద్దిపేట డిపోలో అందజేయాలని తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రయాణికులు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించి సుఖవంతమైన, విలాసవంతమైన క్షేమంగా ప్రయాణం చేస్తూ మునుముందు ఇలాంటి బహుమతులు ఎన్నో గెలుచుకోవాలని, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించి సంస్థను ఆదరించాలని కోరారు.

# రుద్రేశ్వరాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు



కొండపాక మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ రుద్రేశ్వరాలయం మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు ఈనెల 7వ తేదీ గురువారం నుండి నుండి 9వ తేదీ శనివారం వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు గురువారం చే కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు ఉదయం ప్రత్యేక అభిషేకం అర్చన సహస్ర ఘటాభిషేకం పూర్ణాహుతి అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు కార్యక్రమానికి భక్తులందరూ హాజరై స్వామివారి ఆశీర్వాదములు పొందగలరని తెలిపారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

## -ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జరిగిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర గణితం శాస్త్రం-ఎఎఎ వృక్ష శాస్త్రం, పౌరశాస్త్రం పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. రెండవ సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 5723గాను 5468 విద్యార్థులు హాజరైనారు. ఒకేషనల్ విభాగంలో 434 గాను 414 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. జిల్లాలో ఈ రోజు హాజరు శాతం 96 % గా నమోదైంది. ఈ సంవత్సరం కూడా నిమిషం నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాల కు చేరుకున్నారు. జిల్లాలో ఉన్నప్రభుత్వ బాలుర మెదక్ ,రామాయంపేట లోని 4 , చిన్నశంకరంపేట, కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ, పాపన్నపేట,టేక్మాల్ , పెద్ద శంకరంపేట్ , అల్లాదుర్గ్ కేంద్రాలను జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, జిల్లా లో ఉన్న కొల్చారం ,కౌడిపల్లి ,నర్సాపూర్ పరీక్షా కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్యవేక్షించారు.

# ప్రధాని మోడీ సభకు తరలిన పేట బిజెపి నాయకులు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పటాన్ చెరువు లో విజయసంకల్పయాత్ర లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు మంగళవారం పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పలు వాహనాలలో తరలి వెళ్లారు.. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో 9000 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి మోడీ శంకుస్థాపన చేసారని వివరించారు... భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 370 కి పైగా పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుని ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అయన పేర్కొన్నారు.. పేట మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ సంగమేశ్వర్ బుగుడాల కృష్ణ. ఆయా గ్రామాల నుండి బిజెపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు...

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పురోగతి పై సంబంధిత అధికారులతో సమావేశం



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టబోయే పనులన పురోగతి పై సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ మంగళవారం స్థానిక అదనపు కలెక్టర్ ఛాంబర్ లో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహులు సంబంధిత ,ఏ ఈ లతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల పురోగతిపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ పథకం కింద 36 కోట్ల నిధులు సిసి రోడ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం మంజూరు చేసి ఉన్నదనిఎన్నికల కోడ్ దగ్గర పడుతున్న తరుణంలో ఉన్న నిధులను సక్రమంగా వినియోగిస్తూ నాణ్యతా ప్రమాణాలతో సిసి రోడ్ల నిర్మాణ పనులను మొదలుపెట్టి క్షేత్రస్థాయిలో ఎంపీడీవో ,ఎంపీ ఓ, ఏఈలు సమన్వయంగా వ్యవహరించి 20 రోజుల వరకు పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు.

# రేపటి నుంచి రుద్రేశ్వరాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

## ఉత్సవాలకు ఆలయం ముస్తాబు



కొండపాక మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రాంతం ఆలయాలకు ప్రసిద్ధి. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయాల్లో ప్రతి ఏటా ఏదో రకమైన ఉత్సవాలు బ్రహ్మోత్సవాలు ఇప్పటికీ జరుగుతున్నాయి. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన రుద్రేశ్వరాలయం లో వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతాయి.గురువారం రోజున వార్షిక బ్రహ్మోత్సవాలు గురు మదనానంద సరస్వతీ పీఠం పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి అంకురార్పణ చేసి ఉత్సవాలను ప్రారంభిస్తారు. అలాగే మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం జరుగుతుంది. శుక్రవారం మహా శివరాత్రి మహోత్సవం సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి రుద్రేశ్వరుడికి సంతత ధార మహాభిషేకం, రుద్ర హవనం, సహస్ర లింగార్చన, సహస్ర దీపాలంకరణ, స్వామివారి సేవ రాత్రి లింగోద్భవ కాలంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం జరుగుతాయి. ఉత్సవాల ముగింపు రోజైన శనివారం ప్రత్యేక అభిషేకం, అర్చన, సహస్ర ఘటాభిషేకం, బ్రహ్మోత్సవాల సమాపనోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాల్గొనాలని కోరారు.

# ప్రజా సమస్యలు తీర్చడంలో ప్రభుత్వం పని చేస్తుంది

## : మండల అధ్యక్షులు లింగారావు



కొండపాక మేజర్ న్యూస్ : ప్రజల సమస్యలు తీర్చడంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసవి లింగారావు అన్నారు మంగళవారం మండల పరిధిలోని ధర్మకపల్లి గ్రామంలో నీటి ఎద్దడి ఉందని గ్రామస్తులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా వెంటనే లింగారావ్ కొబ్బరికాయ కొట్టి గ్రామంలో బోర్ వేయించారు వేసవిలో నీటి సమస్య తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వము ఎంతో కృషి చేస్తుందని ఆయన తెలిపారు ప్రజా పాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతోనే పరిష్కరించేందుకు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు

# పరిశ్రమల్లో ప్రారంభమైన జాతీయ భద్రత వారోత్సవాలు





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమల్లో మంగళవారం 53వ జాతీయ భద్రత వారోత్సవాలను యజమాన్యాలు ఘనంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా పరిశ్రమ లోని కార్మికులకు భద్రత, ప్రమాదాల నివారణ సమయంలో తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. సేఫ్టీ కిట్స్ ఉపయోగంపై కార్మికులకు వివరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. మార్చి 4 నుంచి 10వ తేదీ వరకు వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు పరిశ్రమ ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమ కార్మికులు, సిబ్బంది పరిశ్రమ మేనేజ్మెంట్ శా, శర్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇర్కోడ్ మోడల్ స్కూల్‌లో గర్ల్స్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్ ప్రారంభం

## – రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి






సిద్దిపేటరూరల్, మేజర్ న్యూస్: అమ్మాయిలకు తలెత్తే ప్రతి సమస్యని తల్లిదండ్రులతో పంచుకోవాలని సిద్దిపేట రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామంలో గల మోడల్ స్కూల్ లో గర్ల్స్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్ ను ఎస్సై ప్రారంభించి మాట్లాడారు. వయసుతో సంబంధం లేని సమస్యలతో పోలీస్ స్టేషన్ ఆశ్రయిస్తున్నారని చెప్పారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల సామాజిక సమస్యలతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయని తెలిపారు. ఉన్నత చదువులు చదివిన అమ్మాయిలు చిన్నచిన్న సమస్యలకి ధైర్యం కోల్పోతున్నారని సూచించారు. ప్రతి అమ్మాయి మానసిక స్థైర్యాన్ని కలిగి ఉండాలని పేర్కొన్నారు. జిల్లా సెక్టోరియల్ అధికారి ముక్తేశ్వరి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తు కోసం వినూతనమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. గర్ల్స్ చైల్డ్ క్లబ్ల ద్వారా బాలికలలోని శక్తి నైపుణ్యాలను పెంపొందించడం కోసం గర్ల్స్ ఎంపవర్మెంట్ క్లబ్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రముఖ న్యాయవాది రేణుక మాట్లాడుతూ సమాజంలో మానవ విలువలు కోల్పోతున్నాయని చెప్పారు. అమ్మాయిల పట్ల అనేక రకాలుగా వివక్షత జరుగుతుందన్నారు. మేధావులు ఇలాంటి వాటిపై మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. నారాయణరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేతా శ్రీ మాట్లాడుతూ అమ్మాయిలకు ఏర్పడిన అనారోగ్య సమస్యలను తల్లితో పంచుకోవడంలో మొహమాటపడుతున్నారని చెప్పారు. తద్వారా అనారోగ్య సమస్య వ్యాధిగా మారిపోతుందని చిన్న వయసులోనే రక్తహీనతను కలిగి ఉంటున్నారని చెప్పారు. పౌష్టికాహారం తీసుకోవడంలో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, ఉపాధ్యాయులు పవన్ కుమార్, దేవేందర్, పద్మజ, ఏఎన్ఎం శోభ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

## : కలెక్టర్ ఎం.మన చౌదరి




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాల లబ్ధి కొరకు ఎంపీడీవో కార్యాలయాలు మరియు మున్సిపల్ కార్యాలయాలలో ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి లబ్ధిదారుల నుండి సంబంధిత గుర్తింపు కార్డులను సేకరించి డాటా కరెక్షన్ చేయాలనీ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రస్థాయి అధికారులు జిల్లా కలెక్టర్లను మరియు జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మన చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలు మరియు 23 ఎంపీడీవో కార్యాలయాలలో ప్రజా పాలన సేవ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల నుండి సంబంధిత గుర్తింపు కార్డులను సేకరించి నిర్దేశిత సమయంలోగా అవసరమైన వారి డాటా దిద్దుబాటు చేస్తామని రాష్ట్ర స్థాయి అధికారులకు తెలిపారు. గృహ జ్యోతి పథకం మరియు మహాలక్ష్మి పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హత గల గ్రామీణ ప్రాంత లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణ ప్రాంతాల లబ్ధిదారులు మున్సిపల్ కార్యాలయాలలో ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, విద్యుత్ బిల్లు మరియు గ్యాస్ పాస్ బుక్ లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి బీఆర్ఎస్ కుట్రలు..!

- –ప్రాజెక్టులు మేమే నిర్మించామంటూ గొప్పలు
- –కాల్వలు తవ్వకాల్లో కాలయాపన చేసి రైతులకు మోసం
- – మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



చిన్నకోదూర్, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పనులు చేయకుండా కాలయాపనతో మాజీ మంత్రి హరీష్ రావు రైతులను మోసం చేశాడని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసం మహేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో ప్రాజెక్టులు నిర్మించి కాలువలు ఎందుకు తవ్వలేదని హరీష్ రావును ప్రశ్నించారు. పంట పొలాలకు కాల్వల ద్వారా సాగునీరు ఇచ్చేందుకు రైతులను మభ్యపెట్టి మోసం చేసి..నేడు రైతులను రెచ్చగొట్టి రోడ్లపైకి తోలుతున్నాడని మండిపడ్డారు. హరీష్ రావు పదేళ్లలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లో ఎలా చేస్తుందన్నారు. హరీష్ రావు,బిఆర్ఎస్ లీడర్ల వైఫల్యాల వల్ల మండలంలో అనేక సమస్యలు తలెత్తయన్నారు.మాచాపూర్, ఎల్లాయపల్లె, చౌదారం తదితర గ్రామాల్లో కాలువలు నిర్మించకుండ బిఆర్ఎస్ నాయకులు రైతుల మధ్యల సమస్యలు సృష్టించి పనులు నిలిపివేశారన్నారు.అధిక కమిషన్లు వచ్చే ప్రదేశాల్లో పనులు చేపట్టి తక్కువ కమిషన్లు వచ్చే ప్రాంతాల్లో పనులు చేయలేదని ఆరోపించారు. నియోజకవర్గంలో రైతులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులు ఎంత బాగున్నాయో రాష్ట్ర ప్రజానీకం గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వాన్ని బధనం చేయకుండా ప్రజలకు, రైతులకు మేలు జరిగే విధంగా ప్రభుత్వ సహాయం తో నియోజకవర్గంలో పనులు చేపట్టాలని ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షుడు సంధబోయిన పర్శరామ్, సెక్రటరీ కోరిమి రాజు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉడుత జయంత్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ పాల్గొన్నారు.

# ఎంపీపీ పై అవిశ్వాసం ప్రకటించిన ఎంపీటీసీలు



కొండపాక మేజర్ న్యూస్ : కొండపాక మండల ఎంపీపీ పై ఎంపీటీసీలు గజ్వేల్ ఆర్డిఓకు అవిశ్వాస తీర్మానం ప్రకటించి నారు మండలంలో కంభంపల్లి ఎంపీటీసీలు తప్ప మిగతా 9 మంది ఎంపీటీసీలు అవిశ్వాసంలో పాల్గొన్నారు ఎంపీపీ రాగళ్ల సుగుణ దుర్గయ్య లపై విరక్తి చెంది అవిశ్వాసం ప్రకటించామని ఎంపీటీసీలు తెలిపారు త్వరలోనే నూతన ఎంపీపీని ప్రకటించాలని ఆర్డీవో కు విన్నవించినట్లు తెలిపారు

# భూ తగాదాలో తమ్ముడిని కడతేర్చిన అన్న

## సాగునీటి వివాదం ప్రాణం





కోహెడ సూర్యమేజర్ న్యూస్ :తోడబుట్టిన వారితో ఉన్న బలం మరేఇతర సంబంధాలకు సరికాదాని చాటి చెప్పాల్సిన దానికి భిన్నంగా స్వంత తమ్ముడినే కడతేర్చిన సంఘటన మండలంలోని వింజపల్లి గ్రామంలో జరిగింది. పోలిసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని వింజపల్లి గ్రామానికి చెందిన కొమ్ముల శ్రీనివాస్‌రెడ్డి, కొమ్ముల తిరుపతిరెడ్డి ఇరువురు అన్నదమ్ములకు తన తండ్రి ఇచ్చిన వ్యవసాయ భూమిని సాగుచేసుకుంటున్నారు. అలాగే పాలుగా వ్యవసాయ బావిని ఇరువురు అన్నదమ్ములు వాడుకుంటున్నారు. దీంతో చెరొకరోజు వ్యవసాయ బావిని తమ పొలాలకు వాడుకుంటూ సాగుచేసుకుంటున్నారు. ఎప్పటిలాగే వ్యవసాయ పొలాన్ని తనవంతుగా మంగళవారం రోజు నీటిని శ్రీనివాస్‌రెడ్డి తన వ్యవసాయ పొలాలకు వదిలివేయగా అక్కడికి చేరుకున్న అన్న తిరుపతిరెడ్డిల మధ్య ఘర్షణ మొదలైంది. తనవంతు అంటే తనవంతనే భావన ఇరువురి మధ్య పెరగడంతో తిరుపతిరెడ్డి గొడ్డలితో శ్రీనివాస్‌రెడ్డిపై వేటు వేశాడు. దీంతో అక్కడికక్కడే శ్రీనివాస్‌రెడ్డి మృతి చెందాడు. మృతిడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

# గృహ జ్యోతి లబ్ధిదారులకు జీరో బిల్లుల అందజేత



మేజర్ న్యూస్ పుల్కల్; మండల కేంద్రం పుల్కల్ లొ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో 200 యూనిట్లు లోపు గృహజ్యోతి పథకం ఉచిత కరెంటు వాడిన ఇండ్లకు జీరో బిల్లులు అందజేసిన విద్యుత్ ఉద్యోగులు లైన్మెన్ సురేందర్, హెల్పర్ సత్యనారాయణ, మండల కేంద్రం కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, బోయిని శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మాజీ ఉపసర్పంచ్ మన్నె విట్టల్, పాల్గొని వ ఆయన మాట్లాడుతూ గృహ జ్యోతి పథకం వలన సామాన్య ప్రజలకు మేలు జరుగుతుందని గృహ అవసరాలకు విద్యుత్ ఉచితంగా ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి దామోదర్ రాజనర్సింహ మంత్రి గారికి పుల్కల్ గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు జీరో బిల్లులు ఇస్తున్నందుకు గ్రామస్తులు ఎంతో సంతోష పడ్డారు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వినియోగదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్‌ఫేయిర్ దోహదం

## విద్యార్థులు శాయ దృకృథాన్ని అలవర్చుకోవాలి



అందోల్ మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్‌లు దోహదపడుతాయని మండల విద్యాధికారి బి.క్రిష్ణ అన్నారు. మంగళవారం జోగిపేటలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో సైన్స్‌ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకించడంతో పాటు వాటికి సంబంధించిన వివరాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.
ప్రకతి గురించి తెలుసుకోవడమే సైన్స్ అని, సమాజం గురించి తెలుసుకోవడం సోషల్ సైన్స్ అని పేర్కొన్నారు. సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాద్యాయులు బోధన సాగించాలని ఆయన సూచించారు. అనంతరం అందోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ పెరిగిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థి దశనుంచే శాయ దక్పదాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు సైన్స్‌పట్ల ఆసక్తిని పెంపొందించుకొని వినూత్న ఆలోచనలతో సాంకేతికతను అందిపుచ్చుకొని ఉన్నత స్థానానికి ఎదుగాలన్నారు. విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలు ఆలోనలు రేకెత్తించేలా ఉన్నాయన్నారు. వీటివల్ల విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తుందన్నారు. విద్యార్థులంతా సీవి రామన్‌ను ఆదర్శంగా తీసుకొని నూతన సైన్స్ రంగంలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డ్రిస్టిక్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ అనంతరెడ్డి, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ (రాజు), ఉపాధ్యాయులు గౌసొద్దీన్, సిద్దేశ్వర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, నవీన్‌గౌడ్, సీని అర్టిస్టు ముప్పారం పద్మారావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని నర్సింహులపల్లె గ్రామంలో రూ.5లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశానుసారం.కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ 2 అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ సమ్మయ్య,ప్రత్యేకాధికారి నాగరాజి,ఎంపీటీసీ కొలిపాక రాజు,పంచాయతీ కార్యదర్శి వంశీధర్,నాయకులు కుంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

## : అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

మర్కుక్ మేజర్ న్యూస్: మండలంలోని పాములపర్తి గ్రామంలో ఆదివారం పెద్ద బోయిన సుగుణమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతురాలి కుటుంబాన్ని మంగళవారంపరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు జుట్టు సుధాకర్, చెక్కల నర్సింలు కొట్టాల మహేష్ తదితరులు ఉన్నారు.



# ఖాన్ చెరువు కట్ట హనుమాన్ దేవాలయానికి 25,000 విరాళం అందించిన అనిల్ రెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : వర్గల్ మండల అంబర్పేట్ గ్రామంలో ఖాన్ చెరువు కట్ట హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ మండపం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ దేవాలయానికి 25,000 రూపాయలు విరాళం అందించిన వర్గల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు అనిల్ రెడ్డి .హనుమంతుని ఆశీస్సులతో ప్రజలందరూ ఎల్లపుడు సుఖసంతోషాలతో ఉండాలని అనిల్ రెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమంలో అంబర్పేట్ హనుమాన్ కమిటీ సభ్యులు కొడపర్తి కృష్ణ ,రాజిరెడ్డి ,కుమార్ యాదవ్ ,శ్రవణ్ రెడ్డి ,వెంకటేష్ సతీష్ ,సల్మాన్ ,నందకుమార్ ,కృష్ణ ,శ్రీకాంత్ ,కనకయ్య తదితరులున్నారు.

# గృహజ్యోతి పథకానికి ప్రజా పాలన సేవా కేంద్రాలు

రామాయంపేట మేజర్ న్యూస్: 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకున్న వారికి గృహ జ్యోతి ద్వారా జీరో బిల్లులు అందేలా ప్రజాపాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీఓ రాజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం రోజున విద్యుత్ వినియోగదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాజిరెడ్డి మాట్లాడుతూ గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకం కింద లబ్ధి పొందని నిరు పేదలకు ప్రయోజనం కల్పించడం లక్ష్యంగా ప్రజా పాలన సేవా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. లబ్ధి పొందని వినియోగదారులు తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంటు బిల్లు, మొబైల్ నెంబరు, ప్రజా పాలన దరఖాస్తు రసీదు జతచేసి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ విఠల్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

## - ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం



రామాయంపేట మేజర్ న్యూస్ : విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. నిజాంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల యందు మంగళవారం రోజున విద్యార్థులచే స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు కనబరిచిన ప్రతిభను చూసి పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు భారీ వారి విధులను చక్కగా నిర్వర్తిస్తూ తమకు కేటాయించిన తరగతుల్లో పాఠాలు చెప్పడం జరిగిందని, అంతేకాక వారి ప్రతిభను బట్టి బహుమతులు కూడా అందజేయడం జరిగిందన్నారు. డిఇఓ అష్రాఫ్, ఎంఈఓ అజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శృతి, ఉపాధ్యాయులుగా శ్రీవల్లి శ్రీ వర్ష అభిరామ్ తదితరులు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల వినయ్ అరుణ విజయ స్వామి, నర్సింలు వినోద్ శ్వేత బాల లక్ష్మి పావని ప్రమీల తదితర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తహసీల్దార్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

బెజ్జంకి,సూర్య న్యూస్: ఇటీవల మండల నూతన తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఊట్కూరి శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండ లాధ్యక్షుడు చెప్యాలా శ్రీనివాస్ గౌడ్, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు షైల ప్రభాకర్,సీనియర్ నాయకులు ఐలేని శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు మధుకర్ రెడ్డి,అనిల్ రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించిన వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించిన సిద్దిపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మద్యం సేవించి వాహనాలు నడిపిన 65 మంది వాహనదారులకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం రోజున ట్రాఫిక్ సిఐ రామకృష్ణ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓవర్ స్పీడ్/ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం/ రాంగ్ సైడ్ డ్రైవింగ్/సెల్ ఫోన్ డ్రైవింగ్/ మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగిన ప్రమాదాల గురించి ఆడియో వీడియో ద్వారా మందుబాబులకు అవగాహన కల్పించడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని , కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని, మరియు ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని, లేకుండా వాహనం నడిపితే ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాద, మరియు రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్నప్పుడు ప్రమాదం జరిగితే ఆ వ్యక్తికి గాని వాహనానికి గాని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి కూడా ఇన్సూరెన్స్ వర్తించదని తెలిపినారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు మరియు అతి వేగంతో వాహనాలు నడిపి జరిగిన ప్రమాదాల గురించి పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, నడిపే వాహనానికి ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని సూచించారు. మద్యం సేవించిన వారితో మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సెలింగ్ వచ్చిన 65 మందిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి : సి పి అనూరాధ

- నేరస్తులకు శిక్షలు పడే విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి.
- ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలి.
- స్టేషన్ రైటర్లు టెక్ టీమ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి.





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : స్టేషన్, రైటర్లకు మరియు టెక్ టీమ్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళ వారం రోజున శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అనురాధ మాట్లాడుతూ క్రైమ్ అగ్నెస్ట్ ఉమెన్ పోక్సో తదితర కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ వేయాలని మరియు సీసీటీఎన్ఎస్ లో చార్జిషీట్ అప్లోడ్ చేయాలని సూచించారు. దొంగతనాల కేసులను త్వరగా ఛేదించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి చార్జిషీట్ కోర్టులో దాఖలు చేయాలని సూచించారు, మిస్సింగ్ కేసులలో ఫోటోలు ఏ రోజుకు ఆ రోజు అప్లోడ్ చేయాలని సూచించారు. స్టేషన్ రైటర్లు, టెక్ టీమ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి ఎప్పటికప్పుడు ఏరోజు కారోజు ఫైల్స్ అప్డేట్ చేసుకోవాలని సూచించారు. స్టేషన్ రైటర్, టెక్ టీమ్స్ సిబ్బంది చాలా కీలకమని తెలిపారు. బెస్ట్ పోలీస్ స్టేషన్ ఎంపిక గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు వస్తే రివార్డులు అవార్డులు తప్పకుండా వస్తాయని తెలిపారు. ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ పెట్టి కేసులు లోక్ అదాలత్ లో డిస్పోజల్ చేయాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో చేస్తున్న కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు అప్లోడ్ చేయాలని సూచించారు. ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ 1, పార్ట్ 2, రిమాండ్ డైరీ చార్జిషీట్ ఏరోజుకారోజు అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపారు. పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులలో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చాలా ముఖ్యమని తెలిపారు. క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉంటే నేరస్తులకు శిక్షలు పడే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. స్టేషన్ రైటర్ టెక్ టీం సిబ్బందికి త్వరలో వర్టికల్ వారిగా రివార్డులు అందజేస్తామని తెలిపారు ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహిస్తున్నందున అధికారులకు సిబ్బందికి పని భారం మరియు ఒత్తిడి తగ్గుతుందని యుఐ కేసులు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టార్గెట్ పెట్టిన కేసులను తప్పకుండా పూర్తి చేయాలని తెలిపారు. ఆన్లైన్ లో పెండింగ్ ఉన్న డాటాను వెంటనే పూర్తి చేయాలన్నారు. స్టేషన్, సర్కిల్ రైటర్లు ఎవరు బాధ్యతవారు తెలుసుకొని, ఎవరు చేయవలసినపని వారు పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ రోల్ క్వాలిటీ విధులు నిర్వహించాలన్నారు, కేసులకు సంబంధించిన ప్రతీ డాక్యుమెంట్ ను అప్లోడ్ చేయాలన్నారు, 5ఎ ఇంప్లిమెంటేషన్ చేసిన ఫోటోలు సిసిటిఎన్ఎస్ సిస్టం లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి కేసులో స్టేషన్ రైటర్లకు, ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు. సిసిటిఎన్ఎస్ సిస్టం లో అప్లోడ్ చేసిన చార్జిషీట్లు సిపి స్థాయి నుండి డీజీపీ స్థాయి అధికారుల వరకు మానిటర్ చేస్తున్నందున ఇన్వెస్టిగేషన్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని తెలిపారు. స్టేషన్ రైటర్లు, సర్కిల్ రైటర్లు ఇరువురు సమన్వయంతో విధులు నిర్వహించి యుఐ కేసులను తగ్గించాలని తెలిపారు. రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో బెస్ట్ పోలీస్ స్టేషన్ ఎంపిక గురించి పోలీస్ అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఐటీ కోర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది శ్రీకాంత్, హరికృష్ణ, స్టేషన్ రైటర్లు టెక్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## కాలుష్యానికి కేరాఫ్ అడ్రెస్‌గా దిగ్వాల్..?

**కోర్టు హెచ్చరించిన పట్టించుకొని నియంత్రణ మండలి**
**వాయు కాలుష్యంతో ప్రజలు విల విల మనకు ఉంది. కాలుష్యం ముప్పు..!**




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : కాలుష్యం కోరల్లో కోహిర్ మండల పరిధిలోని దిగ్వాల్ ప్రాంతంలో ఉన్న ప్రజలు అరణ్యంలో ఉన్నట్లు నివశిస్తున్నారు. రోజు రోజుకు పిరమిల్ ఫార్మ లిమిటెడ్ పరిశ్రమ చుట్టు పక్కల ప్రాంతంలో ఫ్యాక్టరీ వదిలే కెమికల్ కారణంగా గ్రౌండ్ వాటర్ పూర్తిగా కాలుష్య మైంది. దీంతో నీటి కాలుష్యం వలన ఘన పదార్థాల వలన కాలుష్యానికి కేరాఫ్ అడ్రెస్ గా దిగ్వాల్ గ్రామంతో పాటు కవేలి, రాయిపల్లి (డి), మారనున్నాయి. రాత్రి సమయంలో పరిశ్రమ వదిలే వాయువు వలన గాలిలో వాయు కాలుష్యంగా మారి, కిడ్నీ, బిపి, షుగర్, కాలేయం, గుండె వ్యాధులతో ఈ ప్రాంత ప్రజలు రోగాల భారీన పడుతున్నారు. వ్యవసాయ పంట పోలాలు బీడుగా మారుతున్నాయని పలు మార్లు జిల్లా స్థాయి అధికారులకు, పోలుష్యన్ కంట్రోల్ బోర్డు అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది. పరిశ్రమలు వదిలే వ్యర్థ జలాలపై, వాయువులపై పలు మార్లు కోర్టు హెచ్చరించిన నియంత్రణ మండలి అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. పిరమిల్ ఫార్మ లిమిటెడ్ పరిశ్రమ వదిలే కెమికల్ కలుపితం వలన ఈ ప్రాంత ప్రజలు తాగు నీటిలో ప్రతి బోట్టు బోట్టులో విషం చిమ్ముతుంది. ఈ విషం తాగడం వలన రోగాల భారీన పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. కాలుష్యంతో దిగ్వాల్ ప్రాంతం తాండవం గా కేరాఫ్ అడ్రెస్ గా నిలువడంతో ప్రాంత ప్రజలకు రానున్న రోజుల్లో కాలుష్యంతో ముప్పు వందకు వంద శాతం ఉంది. ఈ సందర్భంగా దిగ్వాల్ గ్రామస్తులు గరుగుబాయి ఆశోక్ మాట్లాడుతూ పలు మార్లు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి బోర్డు అధికారులు అగ్రికల్చరల్ బోరు బావుల నీటిని ల్యాంబ్ కు తీసుకేల్లి 1992 సంవత్సరం నుండి 2024 వరకు లేక్కకులేనటువంటి ఎన్నోసార్లు కెమికల్ పరిశీలించారు. జిల్లా పోలుష్యన్ కంట్రోల్ బోర్డు అధికారులు దిగ్వాల్ గ్రామంలోని గరుగుబాయి ఆశోక్ వ్యవసాయ భూమిలో బోరు బాయిలో కెమికల్ కలుషితాన్ని గతంలోనే పరిశీలించారు. వ్యవసాయ భూములు, భోరు బావులలో కెమికల్ కలుషితాన్ని పరిశీలించడంతో కెమికల్ కలుషితం అయినట్లుగా రుజువు అయింది. కాని పరిశ్రమ యాజమాన్యానికి అధికారులు తొత్తులుగా మారడంతో ఇప్పటి వరకు ఒక్క రైతుకు కూడ ప్రభుత్వం నుండి అందే అర్థిక సహాయం అందడం లేదని గరుగు బాయి ఆశోక్ అన్నారు. ప్రభుత్వ అధికారులు, పోలుష్యన్ కంట్రోల్ బోర్డు అధికారులు స్పందించే వరకు వేచి చూడాల్సిందేనని పేర్కొన్నారు..?





## మానసిక ఆరోగ్యం అవశ్యం: వెబ్లైవి



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; ప్రతి ఒక్కరికీ మానసిక ఆరోగ్యం అవశ్యమని, దాని గురించి నిరంతరం చర్చించాలని వెబ్లైవి, న్యాయవాది స్పష్టీకరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హై దరాబాద్ లోని స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో 'బ్రేవ్ టుగెదర్' (ధైర్యంగా కలిసి ఉండడం) అనే అంశంపై మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొబ్ ల్ లైన్ -న్యూయార్క్ 'యువా'ల సంయుక్త సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, మానసిక ఆరోగ్య అవగాహన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.మానసిక ఆరోగ్యంపై నిరంతర చర్చించాల్సిన ఆవశ్యకతను వెబ్లైవి, ప్రస్తావిస్తూ, కళాశాల విద్యార్థులలో గణనీయమైన శాతం ఒత్తిడి, నిరాశ, ఆందోళన, ఆత్మహత్య ఆలోచనలను ఎదుర్కొంటున్నట్టు గణాంకాలతో సహా. వివరించారు. బ్రేవ్ విధానాన్ని ఆమె పరిచయం చేస్తూ, వర్తమానంలో ఉండడం, సరైన అమరికను సృష్టించడం, ప్రశ్నలు అడగడం, భావాలను ధృవీకరించడం, చర్యను ప్రోత్సహించడం వంటి దశలను పరిచయం చేశారు.స్వీయ సంరక్షణ కోసం ప్రతిరోజూ పది నిమిషాలు మన కోసం ఏదైనా చేయడానికి కేటాయించడం, చికిత్సను ఒక ఎంపికగా అన్వేషించడం, సవాళ్లకు చురుకుగా పరిష్కారాలను వెతకడం వంటి ఆచరణాత్మక చిట్కాలను వెబ్లైవి, అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి మానసిక శ్రేయస్సును మెరుగుపరచడానికి, అవసరమైనప్పుడు మద్దతు కోరేందుకు చురుకైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమం మానసిక ఆరోగ్య అవగాహనను ప్రోత్సహించడానికి, వ్యక్తుల మానసిక ఆరోగ్య ప్రయాణానికి మార్గదర్శనం చేయడానికి విలువైన సూచనలను అందించింది.